## నిద్రలో ఉలిక్కిపడి లేచే పసిపిల్లల కళ్ళకు కన్పించే దృశ్యాల వెనుక...



# అమ్మా నాన్నలు

— మంజు

"రేణుక... " చెవిలో గుసగుసగా అంటూ భార్య మీద చెయ్యి వెయ్యబోయిన వాడల్లా 'గీ'మని ఏడుస్తూ, నిద్ర మధ్యలో మంచం మీద లేచి కూర్చున్న కూతుర్ని చూసి ఉలిక్కిపడి అటు తిరిగి పడుకున్నాడు శేఖర్. "బజ్జోతల్లీ..బజ్జోమ్మా"... రేణుక గబుక్కన లేచి కూతురు శ్వేతని తిరిగి పడుకోబెట్టి చిచ్చికొట్టింది. పాపదసలే కోడినిద్ర. చీమ చిటుక్కుమన్నా లేస్తుంది.

నిశ్శబ్దంగా అరగంట గడిచిపోయింది.

మెల్లగా ఇటు తిరిగి భార్య చేతి తన చేతిలోకి తీసుకొంటూ ఏదో చెప్పబోయేడు. ఇంతలో "అమ్మా" అం పిలుస్తూ లేచి కూర్చున్నాడు మూడున్నరేళ్ల శ్రీకాంత్. అసలు వీడు పుట్టినప్పట్నించీ ఇంతే, మామూలుగా చాలా గాఢంగా నిద్రపోతాడు. కాని పొరపాటున తనురేణు వంటి మీద చెయ్యి వెయ్యటం ఆలస్యం అంతే... అంత దూరాన ఉయ్యాల్లో నిద్రపోతున్నప్పుడు కూడ 'కేరు' మంటూ లేచి రాగం అందుకునేవాడు. ఇప్పటి అంతే, వాడు అమ్మకూచి. అమ్మను వదలిపెట్టి ఒక్క క్షణం కూడ ఉండలేడు రేణుక ఏ పని చేసుకుంటున్నా కూడ ఉండాల్సిందే. పైగా చెల్లాయి పుట్టిందగ్గర నుంచీ అమ్మదగ్గర తన స్థానం ఎక్కడ తగ్గిపోతుందోననే బెంగతో ఇంకా చేరికైపోయాడు. శేఖర్ వాడివైపు తినేసేలా చూస్తూ మౌనంగా ఉండిపోయాడు. రేణుక లేచి "ఏమ్మా... పాస్ పోసుకుంటావా" అంటూ శ్రీకాంత్‌ని భుజం మీద వేసుకుని బాత్‌రూంలోనికి తీసుకుని వెళ్లింది. ఐదు నిమిషాల తర్వాత తిరిగి తీసుకుని వచ్చి మళ్లీ పడుకోబెట్టి దుప్పటి కప్పింది.

వారం రోజులు పుట్టింటికి వెళ్ళి, ఆరోజే తిరిగి వచ్చింది రేణుక. ఆమె వచ్చి భర్త పక్కన పడుకుంటూ "ఇదిగో చూడండి పిల్లలు ప్రయాణ బడలిక వల్ల చిరాకుగ ఉండి, ఈ రోజు సరిగ్గా నిద్రపోవటం లేదు ఇక పిచ్చి వేషాలు వెయ్యకుండా బుద్ధిగ పడుకోండి. విశేషాలుంటే రేపు చూసుకోవచ్చు" అని మెల్లిగా అంటూ కళ్ల మీద చేయి వేసుకుని నిద్ర కుపక్రమించిది అసలే వారం రోజుల నుంచి విరహంతో వేగిపోతున్న శేఖర్, ప్రక్కనే పడుకున్న భార్య వంక చూస్తూ ఎప్పటికో నిద్రలోకి జారుతూ గడియారం పన్నెండు గంటలు కొట్టడం విన్నాడు.

హఠాత్తుగా మెలుకవ వచ్చింది శేఖర్‌కి. పడుకునే టేబిల్ మీద ఉన్న టైంపీస్ వైపు చూశాడు. తెల్లవారుజాము నాలుగు గంటలు సూచిస్తోంది. ఉన్నట్టుండి తనకు ఇప్పుడు మెలుకువ రావటానికి కారణమేమిటా అని ఆలోచించాడు.

'ఓహో...అవును కదూ! తను రాత్రి రేణుక గురించి ఆలోచిస్తూ నిద్రపోవటం వల్ల సరిగా

నిద్రపట్టక, కలత నిద్రలో మెల కువ వచ్చింది.' ఇలా అనుకోగానే రాత్రి పస్తు పడుకున్న మనసులో తిరిగి తలెత్తింది. వెంటనే పక్కకి తిరిగి నిద్రలో ఉన్నభార్యని బలవంతగా తన తిప్పుకుంటూ మెల్లిగా పిలిచాడు. తిరిగిన రేణుక అతడి స్పర్శ తగ నిద్రవంత్తులోనే అ పెనవేసుకుపోయింది. ఆమెని ఐ గుండెలకి హత్తుకుంటూ ఆమె పెదాల ముద్దు పెట్టుకున్నాడు శేఖర్. అ మ్రోగినట్టు టక్కున లేచి కూర్చుని, చేతులతో కళ్లు నులుముకుం అమ్మకోసం వెతుక్కుంటూ చీకట్లో దిః చూస్తున్న శ్రీకాంత్‌ని చూడగానే చేతులు అప్రయత్నంగా భ వదిలేశాయి. "బాబు లేచాడు ఎ మళ్ళి చిచ్చి కొట్టిరా త్వరగా" అంటున మాటలతో నిద్రమత్తు వదలిపోయిన కంగారుగా లేచి కొడుకు దగ్గరికి 'కాంతూ! ఏం కావాలమ్మా? పాస్ వస్ అంది. "ఊహు" అన్నాడు వాడు. మంచినీళ్ళు తాగుతావా" అంటే "ఉహు" అన్నాడు. "మరయితే ఎం లేచావమ్మా? ఏంకావాలి" కొడుకుని తీసుకొని పడుకోబెట్టబోతూ మళ్లీ అడి మంచం మీద పడుకుని తల్లి మొహ చూస్తూ " అమ్మ నాన్న దగ్గర బ అందుకనే లేచా. నాన్న తటీఫ్. నువు నువు నాదగ్గర బజ్జో" అన్నాడు శ్రీకాంత్ ముద్దు మాటలతో. కొడుకు మాటలు విన్న భార్యభర్తలు ఒకరి వైపు చూసుకున్నారు. ఆ పనివాడి ముంద పోయినందుకు 'ఒక్కక్షణం సిగ్గుపడ్డారు' కాని ఆ వెంటనే ప ఏమార్చటానికి ప్రయత్నిస్తూ " కదూ! నువు, నేను ఇద్దరం నాన్నతో నేను నీదగ్గరే బజ్జుంటానమ్మా. మరి కళ్లు మూసుకుని బజ్జో "అంటూ ప్రక్కనే పడుకుని, మెడచుట్టూ కొడుకు చేతి మీద చెయ్యి వేస్తూ కొంటెగా చూసింది. 'ఊహ పసిపిల్లలు. వాళ్లకేం తెలీదు అనుక గానీ అమ్మో....అసాధ్యులు ఈ పిల్లలు' అనుకుంటూ ఉన నిట్టూర్చాడు శేఖర్.

# జనమే నేనై





నాకు బాధపడటం తెలుసు!
నాకు కన్నీళ్ళను ప్రేమించటం తెలుసు!
సుఖాల్ని స్వంతంచేసుకున్న ఈ దుర్వ్యవస్థలో
నాకు కష్టాల్ని గౌరవించటం తెలుసు!
బాధంటే తెలియనివాడు—గాయాల్ని చూడనివాడు
కవిత్వం కవచాలాన్ని ధరించలేడు—కదనరంగంలో దూకలేడు
నిప్పుల్లో కాలింతర్వాతే—ఇనుపముక్క ఆయుధమైనట్టు
ఉలిదెబ్బ తగిలింతర్వాతే—రాయి రూపాన్ని దిద్దుకున్నట్టు
నన్ను నేను ముక్కలు ముక్కలుగా నరుక్కుని
నన్ను నేను దగ్ధం చేసుకుని—పద్యాన్నవుతాను.
అడవుల్ని నిద్రలేపే గిరిజన సామూహిక నృత్యాన్నవుతాను.
మోటబావినుండి పాటల్ని చేది, పొలాల్ని పారించే జీతగాడు
బాల్యాన్ని పశువులకు మేతవేసి, ఈలవేస్తూ తిరిగే పసివాడు
నామీద ముద్రపడే అక్షరాలు—నన్ను కవిత్వం చేసే సముద్రాలు
గడ్డికోయడానికో—కట్టెలు మోయడానికో, శరీరాల్ని అంకితం
చేసినవాళ్ళు
నాగలివెంటో—కాల్వలవెంటో, బతుకంతా నడిచేవాళ్లు
నన్ను మట్టిని చేసి—విత్తనంచేసి—విశ్వమంతా పరిమళాల్ని
నింపుతారు.
నా కన్ను వాలిన చోటల్లా కవిత్వమే కనబడ్తుంది
జనం కవిత్వం—జననం కవిత్వం—జనం నడిచేబాట కవిత్వం
చెమట కవిత్వం—చేలు కవిత్వం—పనిచేసే చేతుల సౌందర్యం
కవిత్వం
పవిత్రంగా బతుకును ప్రేమించేవాడు
జనంలో కదలికలాన్ని కదలికల చైతన్యాన్ని దర్శించేవాడు
కవిత్వం రాయగలడు
కవిత్వం కట్టగలడు
కవిత్వం పాడగలడు
నేను కవిత్వం కోసం జనంలోకి వెళ్లాను
నేను జనజీవనం కోసం జనమేనేనై బతుకుతాను.

—ఆశారాజు